క్లుప్తంగా

ఘనంగా 108 కృపారాంజీ మహారాజ్ సాత్వి పురస్కర్


ఆశీర్వాదం తీసుకుంటున్న ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్: బేగంబజార్‌లో శ్రీశ్రీ 108 కృపారాంజీ మహారాజ్ సాత్వి పురస్కర్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భ్రంశారీజీ మహారాజ్, తుల్జారాంజీ మహారాజ్ పాల్గొని పలు ఆధ్యాత్మిక బోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్, రాజ్‌పురోహిత్ సంఘం నాయకు లు జోగ్‌సింగ్, విజయరాజ్, గుమాన్‌సింగ్, అర్జున్‌సింగ్, కార్పొరేటర్ శంకర్‌యాదవ్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు


బేగంబజార్ ఆంధ్ర సరస్వతి బాలిక పాఠశాలలో

అబిడ్స్: బేగంబజార్ ఫీల్‌ఖానాలోని ఆంధ్ర సరస్వతి బాలిక పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇండియన్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు చేపట్టారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థినులు పాల్గొన్నారు. రాష్ట్ర బీజేపీ మహిళా నాయకురాలు, మార్గదర్శిని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు అరుణజ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని ముగ్గుల పోటీలను పర్యవేక్షించారు.

పాల వృత్తిదారులకు లైసెన్సులు ఇవ్వాలి

గోల్కొండ: పాల అమ్మకం విషయంలో ప్రభుత్వం కార్పొరేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతుందని కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్‌యాదవ్ అన్నారు. గురువారం కార్వాన్ యాదవ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంత కాలంగా కొందరు అధికారులు పాల వృత్తిని నమ్ముకున్న యాదవులపై దాడుల పేరుతో అక్రమ కేసులు బనాయిస్తుందని ఆరోపించారు. పాల నాణ్యత విషయంలో కులవృత్తుల వారిపై దాడులను ఆయన ఖండించారు. పాల వ్యాపారులకు లైసెన్స్ ఇస్తే మంచిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అన్నుయాదవ్, సందేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ఊరెళ్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి


వంశీకృష్ణారావు

సంతోష్‌నగర్: సంక్రాంతిని పురస్కరించుకొని గ్రామాలకు వెళ్లే ప్రజలు తమ ఇంట్లోని విలువైన వస్తువులు, నగదును బ్యాంక్ లాకర్లలో భద్రంగా దాచుకోవాలని సంతోష్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వంశీకృష్ణారావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం స్టేషన్‌లో మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలోని ప్రజలు పండగ సందర్భంగా ఊరెళ్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇంటి ముందు, గదిలో లైట్ వెలిగేలా చూసుకోవాలన్నారు. ఇంటి ఆవరణలో మహిళలు ముగ్గులు వేసే సమయంలో తమ ఒంటిపై ఉన్న ఆభరణాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.

అలరించిన సంగీత కచేరి


వేడుకలను ప్రారంభిస్తున్న ఉదయ శంకర్

నాంపల్లి: ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఆధ్వర్యంలో యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని, త్యాగరాజ ఆరాధన ఉత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు వర్సిటీ త్యాగరాజ సంగీత మహోత్సవం వీనుల విందుగా జరిగింది. యువ సంగీత విద్వాంసులు మృదుల అశ్విన్, సాత్విక మోహన్ సంగీత కచేరి ఆహూతులను అలరింపజేసింది. అనంతరం సుప్రసిద్ధ హైదరాబాద్ బ్రదర్స్ శేషాచారి, రాఘవాచారి త్యాగరాజ కీర్తనలు ఆలపించారు. ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం ప్రోగ్రామ్ డైరెక్టర్ ముకుందశర్మ, వి.హబ్ సీఈఓ దీప్తిరావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. కర్ణాటక శాస్త్రీయ సంగీతాన్ని పరిరక్షణకు, యువతలో సంగీత స్ఫూర్తిని పెంపొందించడానికి ఆకాశవాణి కృషి చేస్తుందని డైరెక్టర్ ఉదయశంకర్ తెలియజేశారు.


మాసాబ్‌ట్యాంకులోని ప్రభుత్వ బీఈడీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ ఉషారాణితో పాటు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. - సాక్షి, సిటీబ్యూరో

స్ఫూర్తి ప్రదాత వివేకానంద


ఇసామియాబజార్‌లో నివాళులర్పిస్తున్న మంత్రి తలసాని, గడ్డం శ్రీనివాస్ యాదవ్

అబిడ్స్, మెహిదీపట్నం, చార్మినార్ జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గురువారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు వివేకానంద విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజ సేవ, దేశభక్తిలో నేటి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పలువురు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సేవలను కొనియాడారు.
- అబిడ్స్, మెహిదీపట్నం, చార్మినార్ జోన్ల బృందం


నివాళులర్పిస్తున్న కుమార్‌చౌదరి యాదవ్, శాంతికుమార్, హరీష్ యాదవ్


ఏక్తా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. నివాళులర్పిస్తున్న రాజేష్‌యాదవ్ తదితరులు


గౌలిపురా చౌరస్తాలో..


భరత్‌నగర్‌లో.. బీజేపీ ఇన్‌చార్జ్ అమర్‌సింగ్, లక్ష్మీనారాయణ, రాజ్‌పాల్


ఉస్మానియా ఆస్పత్రిలో నివాళులర్పిస్తున్న డాక్టర్ నాగేందర్ తదితరులు


గోషామహల్‌లో.. గోపాల్‌జీ, నట్రాజ్ నాందారి తదితరులు

వార్షికోత్సవం



సుల్తాన్‌బజార్: త్యాగరాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి 176వ ఆరాధనోత్సవం రాంకోఠిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాఘవరాజ్‌భట్, అధ్యాపకులు పంచరత్న కీర్తనలు గోష్ఠిగానం చేశారు. అనంతరం కళాశాల 70వ వార్షికోత్సవం సందర్భంగా కర్ణాటక గాత్రం లావణ్య లత శిష్య బృందం, డోలు రవిచంద్రబాబు, కర్ణాటక వయోలిన్, కే.అనిల్‌కుమార్, మృదంగం రాజగోపాలచారి, కథక్ నృత్యం రాఘవరాజ్‌బట్, కూచిపూడి నృత్యం భాగ్యలత శిష్యబృందం కీర్తనలు గానం చేశారు. ఈ కళాశాల ప్రిన్సిపాల్ రాఘవరాజ్ భట్, సూపరింటిండెంట్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రమ, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, టైపిస్ట్ నాగరాజు, వినోద్ విక్రం ఫిరోజ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పక్కాగా నేరాల నియంత్రణ


మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

గోల్కొండ: దేశంలో తెలంగాణ పోలీసుల పనితీరు దేశంలోని అత్యుత్తమంగా ఉందని లంగర్‌హౌస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం నానల్‌నగర్ చౌరస్తా వద్ద గల ఎక్బాల్ కన్వెన్షన్‌లో కమ్యూనిటీ పోలిసింగ్‌పై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేరాల అదుపుతో పాటు నేరగాళ్లను పట్టుకోవడం వరకు పోలీసులు ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. అంతేకాకుండా నేరాల నియంత్రణకు బస్తీలు, కాలనీల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి తాము అవలంభిస్తున్న ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానం ఎంతగానో సత్ఫలితాలు ఇస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నరేంద్ర, శృతితో పాటు పలువురు పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్

గోల్కొండ: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని.. అధికారులకు అన్ని రకాల సహాయ సాకారాలు అందిస్తానని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం ఎండీ లైన్స్‌లోని ఒవైసీ కమ్యూనిటీహాల్‌లో జరిగిన కంటి వెలుగు సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పేదల కోసం ప్రవేశపెట్టిందన్నారు. నిరుపేద కూలీలు, కంటి దవాఖానాలకు వెళ్లే ఆర్థిక స్థోమత ఉండదని, చాలా మందికి కంటి చూపు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియవని ఆయన అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో విధులు నిర్వహించే అధికారులు పేదలు నివసించే బస్తీలు, మురికి వాడలపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆయన అన్నారు. టోలిచౌకి అతిపెద్ద లేబర్ అడ్డా ఉందని, అక్కడ సైతం కంటి వెలుగు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి నిరుపేద కూలీలకు కంటి పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు సైతం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. కార్వాన్‌లో పన్నిపుర కమ్యూనిటీహాల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ కమ్యూనిటీహాల్, హరిదాస్ కమ్యూనిటీహాల్, గోల్కొండ స్పోర్ట్స్ కాంప్లెక్స్, హకీంపేట్ బస్తీ దవాఖానాల్లో కంటి వెలుగు కేంద్రాలు ఉంటాయని ఆయన అన్నారు. కంటి పరీక్షలకు వచ్చే వారు ఆధార్ కార్డు, రెండు ఫోన్ నెంబర్లు వెంట తెచ్చుకోవాలని, కంటి శస్త్ర చికిత్సలు అవసరం అయిన వారికి ప్రభుత్వ, ప్రైవేటు కంటి దవాఖానాల్లో చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ తహసీల్దార్ ఎస్.ఎం. హసీనా, బల్దియా డిప్యూటీ కమిషనర్‌తో పాటు డాక్టర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.


ముగ్గురు వలంటీర్లకు ప్రశంసాపత్రాలు


వేడుకల్లో పాల్గొన్న సిటీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

చార్మినార్: కేంద్ర, రాష్ట్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ యువజన దినోత్సవంలో ప్రభుత్వ సిటీ కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ ఆశుతోష్ మిశ్రా, డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, మెమొంటోలు ప్రదానం చేశారు. కళాశాల నుంచి ముగ్గురు వలంటీర్లు మామిడి శివ, అంకిత, హరికృష్ణ హుబ్లీలో జరుగుతున్న జాతీయ యువజన వారోత్సవాలకు ఎన్నికయ్యారు. అక్కడ పీఎం మోదీ ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఇందుకు వలంటీర్లు, ప్రొగ్రామ్ అధికారిని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రొగ్రాం అధికారి డాక్టర్ నాగరాజు, 50 మంది వలంటీర్లు పాల్గొన్నారు.

పీజేఆర్‌కు ఘన నివాళి

దూద్‌బౌలి: చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావన స్మారక సమితి ఆధ్వర్యంలో మాజీ సీఎల్పీ నాయకుడు పి.జనార్దన్‌రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్ పాల్గొని జనార్దన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా నాయకుడిగా మన్ననలను పొందిన గొప్ప నాయకుడు పీజేఆర్‌ను అభివర్ణిస్తూ నగరంలో మరి ముఖ్యంగా పాతబస్తీలో ప్రజలతో అవినాభావ సంబంధాలు ఉండేవన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నయ్యలాల్, రాజేశ్‌కుమార్, హాజీ మూసా, రాజేశ్ వాల్మీకి, టి. చంద్రోశేఖర్, అస్గర్ అలీ పాల్గొన్నారు.



అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

గౌలిపురా: అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిని మొఘల్‌పురా పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 29 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 10 క్వింటాళ్ల గోధుమలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన అర్జున్‌యాదవ్ (24) కాటేదాన్‌లో నివాసముంటూ బండ్లగూడకు చెందిన వాజిద్ వద్ద డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. వాజిద్ తలాబ్‌కట్టా పరిసర ప్రాంతంలోని ప్రజల వద్ద రేషన్ బియ్యాన్ని తీసుకురావాలని అర్జున్‌యాదవ్‌కు సూచించడంతో తన టాటాఏసీ వాహనంలో 29 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 10 క్వింటాళ్ల గోధుమలను తరలిస్తున్నాడు. దీనిపై విశ్వసనీయ సమాచారం అందుకున్న మొఘల్‌పురా పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో టాటా ఏసీ వాహనం డ్రైవర్ అర్జున్‌యాదవ్‌ను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 29 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 10 క్వింటాళ్ల గోధుమలను స్వాధీనం చేసుకొని సివిల్ సప్లాయి అధికారులు అప్పగించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని ప్రధాన నిందితుడు వాజిద్ కోసం గాలిస్తున్నారు.

వన్‌గ్రామ్ జ్యువెలరీ షాపులో అగ్నిప్రమాదం

అఫ్జల్‌గంజ్: ఉస్మానియా ఆస్పత్రి సమీపంలోని పటాన్‌వాడిలో ఓ వన్‌గ్రామ్ జ్యువెలరీ (ఇమిటేషన్ జ్యువెలరీ)లో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు, షాపు యజమానికి, పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకొని దాదాపు 3గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఉస్మానియా ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఇండియన్ ఇమిటేషన్ గోల్డ్ జ్యువెలరీ పేరుతో స్థానికంగా నివాసముండే విద్యాసాగర్ అనే వ్యక్తి వ్యాపారం నిర్వహిస్తున్నాడు. బుధవారం రాత్రి 10.30 గంటలకు యథావిధిగా షాపు మూసివేసి ఇంటికి వెళ్లిపోయాడు. అతను వెళ్లిన కొద్ది సేపటి తర్వాత షాపులో నుంచి మంటలు, భారీగా పొగ రావడంతో వెంటనే స్థానికులు షాపు యజమానికి, పోలీసులకు సమాచారం అందించారు. దాదాపు 8 ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రమాదంలో దాదాపు రూ.50 లక్షలు నష్టం కలిగినట్లు షాపు యజమాని తెలిపారు.

ఆధునిక టెక్నాలజీతో మచ్చలు మాయం


వర్క్‌షాపులో మాట్లాడుతున్న ప్రతినిధి

అఫ్జల్‌గంజ్: టెక్నాలజీతో మచ్చలను ఇకపై పూర్తిగా చెరిపివేయవచ్చని ఉస్మానియా ఆస్పత్రి డీవీఎల్ విభాగాధిపతి డాక్టర్ వెంకటకృష్ణ అన్నారు. ఈ మేరకు గురువారం ఉస్మానియా ఆస్పత్రిలోని డీవీఎల్ విభాగంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ రీసెర్చ్, ఐసీఎంఆర్, లెప్రా సొసైటీ, టీపీహెచ్‌ఆర్‌సీ, డీవీఎల్ ఉస్మానియా విభాగం ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా తీసుకువచ్చిన ప్లేట్‌లెట్ రిచ్ ఫ్యాబ్రినొజెన్ (పీఆర్‌ఎఫ్) విధానంపై పీజీలకు, మెడికల్ ఆఫీసర్‌లకు రెండు రోజుల వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంటకకృష్ణ మాట్లాడుతూ.. షుగర్, కుష్టి, ఇతర వ్యాధిగ్రస్తులకు చాలా కాలంగా పుండ్ల వల్ల కలిగిన మచ్చలు ఈ ఆధునిక పద్ధతి ద్వారా పూర్తిగా తీసివేయవచ్చన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ వర్క్‌షాపు ఏర్పాటు చేసిన ప్రతినిధులను అభినందించారు.

సాలార్‌జంగ్ మ్యూజియంలో రంగోలి పోటీలు


ముగ్గులను పరిశీలిస్తున్న ఏబీవీ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కావ్య కిషన్‌రెడ్డి

బహదూర్‌పురా: 75వ ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా సాలార్‌జంగ్ మ్యూజియంలో గురువారం మహిళలు, బాలికలకు రంగోలి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏబీవీ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కావ్య కిషన్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలైన వారికి మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ నాగేందర్‌రెడ్డి, సిబ్బందితో కలిసి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాలార్‌జంగ్ మ్యూజియం క్యూరేటర్, మ్యూజియం సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మహ్మద్ వసీవుద్దీన్

యాకుత్‌పురా: ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా నూతన తాగునీటి పైప్‌లైన్ పనులకు చేపట్టామని రెయిన్‌బజార్ కార్పొరేటర్ మహ్మద్ వసీవుద్దీన్ తెలిపారు. మౌల్లా కా చిల్లా, ముర్తజానగర్, యక్రబ్‌నగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఆయన సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కొన్నేళ్ల క్రితం బస్తీల్లో ఏర్పాటు చేసిన తాగునీటి పైప్‌లైన్‌తో నిత్యం సమస్యలు తలెత్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో తాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మజ్లిస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ వసీముద్దీన్, పార్టీ ఏరియా కమిటీ అధ్యక్షుడు మహమూద్, నాయకులు పాల్గొన్నారు.

14 నుంచి కోవెల రంగనాయక స్వామి సంక్రాంతి ఉత్సవాలు


ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

గోల్కొండ: నానల్‌నగర్ తిరుపల్లిగడ్డలోని శ్రీ కోవెల రంగనాయకస్వామి సంక్రాంతి జాతర ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరాజు తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా మహిళలకు రంగోలి పోటీలు, ఆలయ కేలండర్‌ను ఆవిష్కరిస్తున్నామని గురువారం ఆయన ఆలయం వద్ద తెలిపారు. ఈ నెల 14న ఉదయం 9 గంటలకు స్వామి వారికి విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, అభిషేకం, శేష వస్త్రాలంకరణ, అష్టోత్తర పూజ, నీరాజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో మహిళలకు రంగోలి పోటీలు, మధ్యాహ్నం కేలండర్ ఆవిష్కరణ, ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం ఉంటుంది. 15న మండప పూజ, నిత్యార్చన, హవనం, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయి. 16న ఉదయం స్వామి వారికి పూజలు, భజన, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఉంటాయి.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



వేడుకల్లో కృష్ణభాస్కర్, దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ రేవ్ బ్రదర్ షాజహాన్ ఆంటోని

అబిడ్స్: విద్యార్థులు విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్ పేర్కొన్నారు. అబిడ్స్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ రేవ్‌బ్రదర్ షజాన్ ఆంటోని ఆధ్వర్యంలో జరిగిన అవార్డ్స్ డే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు పలు పదవుల్లో ఉండడం గర్వకారణమన్నారు. ప్రిన్సిపాల్ రేవ్‌బ్రదర్ షాజహాన్ ఆంటోని మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక, ఇతర రంగాల్లో రాణించే విధంగా యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. పూర్వ విద్యార్థులతో పాటు ప్రస్తుత విద్యార్థులు విద్యారంగం, క్రీడలు, సాంస్కృతిక, ఇతర రంగాల్లో విజేతలుగా రాణించినవారికి బహుమతులను కృష్ణభాస్కర్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి దుర్గప్రసాద్, మేజర్ జనరల్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రేవ్ బ్రదర్ షాజహాన్ ఆంటోని అందజేశారు.

సందడిగా సంక్రాంతి వేడుకలు


మురాద్‌నగర్ రవీంద్రభారతి పాఠశాలలో..

విజయనగర్‌కాలనీ: విజయనగర్‌కాలనీ రవీంద్ర భారతి పాఠశాలలో గురువారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. పల్లెటూరి అమ్మాయిలుగా, రైతులుగా చూడచక్కటి వేషధారణతో సంక్రాంతి వేడుకల్లో సందడి చేశారు. రవీంద్రభారతి విద్యాసంస్థల మెహిదీపట్నం జోన్ డీన్ ప్రియామనీష్ మాట్లాడుతూ.. దేశంలోనే అన్ని పండగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకు దసరా, దీపావళి, రంజాన్, క్రిస్మస్, సంక్రాంతి, ఉగాది తదితర పండుగలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ నూరీన్ ఫాతిమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మురాద్‌నగర్‌లో..

గోల్కొండ: తెలుగువారి పండగల్లో సంక్రాంతికి ఎంతో ప్రాధాన్యత ఉందని మురాద్‌నగర్ రవీంద్ర భారతి పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి అన్నారు. గురువారం పాఠశాలలో సంక్రాంతి వేడుకలు జరిగాయి. బాలబాలికలు వివిధ రకాల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. మెహిదీపట్నం జోన్ డీన్ ప్రియామనీష్, అకాడమిక్ ఇన్‌చార్జి నస్రీన్ ఫాతిమా పాల్గొన్నారు.

సంతోష్‌నగర్‌లో..

సంతోష్‌నగర్: సంతోష్‌నగర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో గురువారం ఘనంగా సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు హరిదాసు, రైతులు వేషధారణలను ధరించి తమ నృత్యాలు, పాటలతో లఘునాటికను ప్రదర్శించారు. జోనల్ డీన్ జ్యోతి, ప్రిన్సిపాళ్లు పరిమళ, నవనీత, డివిజనల్ ఇన్‌చార్జి దయాకర్ పాల్గొన్నారు.


విజయనగర్‌కాలనీలో..


సంతోష్‌నగర్ రవీంద్రభారతి పాఠశాలలో..

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9010221230
9010463222
9553955684